**GNANA JYOTHI QUIZ COMPETITIONS ORGANISED AT GJC, DAHEGA0N BY STAFF OF GDC BELLAMPALLY**



# విద్యార్థులకు క్విజ్ పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేత

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సోముల చంద్రశేఖర్ మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి ఆధ్వర్యంలో పలు కళాశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి సీఈసీ మొదటి సంవత్సరం విద్యార్థులు సీహెచ్.రజనీకాంత్, నవీన్, సురేష్, రజిత, శ్రావణ, ద్వితీయ బహుమతి బైపీసీ ప్రథమ సంవత్సరం పురుషోత్తం, ప్రవీణ్, సాయికుమార్, శేఖర్, మహేష్ పొందారని తెలిపారు. జిల్లాస్థాయిలో బెల్లంపల్లిలో నిర్వహించే క్విజ్ పోటీల్లో వీరు పాల్గొంటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీనరసింహా, అధ్యాపకులు మోహన్, తిరుపతి, ఏకాంబరం, అధ్యాపకులు గణపతి, మహేందర్, సురేశ్, బావాజీ, నవీన్‌కుమార్, గణే, సోమేశ్వర్, మహేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్



## GYANA JYOTHI QUIZ COMPETITIONS ORGANISED AT REBBENA GJC BY STAFF OF GDC BELLAMPALLY




### ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు

**● అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీనరసింహ**



బహుమతి అందజేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నైతం శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీనరసింహ

రెబ్బెన, న్యూస్ టుడే : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు ఎంతో ఉపయోగ పడతాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. లక్ష్మినరసింహా అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బెల్లంపల్లి ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులు వంశీకృష్ణ, వంశీకుమార్, రాజశేఖర్, ఈ. వంశీ, పవన్‌కల్యాణ్, రాజేశ్‌లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యంతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నైతం శంకర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు తిరుపతి, ఏకాంబరం, జూనియర్ కళాశాల అధ్యాపకులు సతీష్, ప్రకాష్, అమరేందర్‌రెడ్డి, మల్లేశ్వరి, సంధ్యారాణి, సరళ పాల్గొన్నారు.

# GYANA JYOTHI QUIZ COMPETITIONS ORGANISED AT GJC (B) BELLAMPALLY BY STAFF OF GDC BELLAMPALLY






బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ గోపాల్



క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు

## జ్ఞానసముపార్జనలో ముందుండాలి

**బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** జ్ఞాన సముపార్జనలో విద్యార్థులు ముందుండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జ్ఞానజ్యోతి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు విద్యతో పాటు పోటీ పరీక్షలకు అనుగుణంగా సిద్ధం కావాలన్నారు. క్విజ్ పోటీలు విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంచుతాయన్నారు. డిగ్రీ పూర్తయ్యే సమయానికి పోటీ పరీక్షలను ఎదుర్కొనే విజ్ఞానవంతులుగా మారడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కళాశాలలో వివిధ సెక్షన్ల నుంచి పలు గ్రూపులుగా విభజించి క్విజ్ నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, కరంట్ ఎఫైర్స్, హిస్టరీ, పాలిటీ, జనరల్ సైన్స్, తెలుగు విషయాలపై క్విజ్ చేపట్టారు. వీటి నుంచి వివిధ ప్రశ్నలను అడిగారు. క్విజ్ పోటీల్లో రోహిత్, సాయికృష్ణ, రవితేజ, కీర్తన, అభినాష్, సాయిలు మొదటి బహుమతి సాధించారు. వీరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్‌నారాయణగౌడ్‌లు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లత, లక్ష్మీ నరసింహంలు పాల్గొన్నారు.

# GNANA JYOTHI QUIZ COMPETITIONS ORGANISED AT GJC (G) BELLAMPALLY BY STAFF OF GDC BELLAMPALLY






క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

## జ్ఞానజ్యోతితో విజ్ఞానం పెంపొందుతుంది

**బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** జ్ఞానజ్యోతి కార్యక్రమంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీలత అన్నారు. సోమవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జ్ఞానజ్యోతిలో భాగంగా క్విజ్‌ను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో 56మంది విద్యార్థినులు పాల్గొన్నారు. శ్రీలత మాట్లాడుతూ.... పోటీ పరీక్షలను ఎదుర్కోవాలంటే అన్ని అంశాలపై పట్టు సాధించాలన్నారు. డిగ్రీ తర్వాత ఉన్నత ఉద్యోగాలను పొందడానికి జ్ఞానం ఎంతో అవసరమన్నారు. జ్ఞానజ్యోతిలో గ్రూప్-సి విద్యార్థినులు శంకరమ్మ, వరలక్ష్మి, విసిల, శ్రీలేఖ, శైలజలు ప్రథమ స్థానంలో నిలిచారు. గ్రూప్-డి విద్యార్థినులు సంయుక్త, అంజలి, శిరిష, సౌందర్య, శ్రావని, దేవీలు గెలుపొంది ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు గడెల్లి మోహన్, శంకర్, లక్ష్మి, నరసింహం, వెంకన్నలు పాల్గొన్నారు.